# గుండెలోంచి అరుణోదయం

కవితా సంపుటి



అంగులూరి అంజనీదేవి

# గుండెలోంచి అరుణోదయం

(కవితా సంపుటి)

11-1-1987 ఉమ్మెత్తల అవార్డు పొందినది

## అంగులూరి అంజనీదేవి

చరణ్ పబ్లికేషన్స్

హన్మకొండ, వరంగల్ జిల్లా.

# GUNDELONCHI ARUNODAYAM

**(Kavitha Samputi)**

By

**ANGULURI ANJANI DEVI**
P.B.R. Complex, H.No. 1-7-1044/2,
Up-Stair Indian Bank, Hunter Road,
Hanamkonda, Warangal Dist.
Cell: 7893555237
Emial: anguluri.anjanidevi.novelist@gmail.com
Website: www.angulurianjanidevi.com

*Published by :*

**Charan Publications**
Hanamkonda, Warangal Dist.

*First Edition :* **August 1986**
*Second Edition :* **April 2014**

*Price :* **Rs. 80-00**

Printed at:

**CHARAN OFFSET PRINTERS**
Hanamkonda, Warangal Dist.

# ఇందులో....


| | | |
|---|---|---|
| 1. | కవి హృదయం | 19 |
| 2. | గుండె మండిన ఎరుపు | 20 |
| 3. | జనారణ్యంలో జీవితం | 21 |
| 4. | భవిష్యత్ కురిసే ఆనందభాష్పం | 22 |
| 5. | గుండెలోంచి అరుణోదయం | 23 |
| 6. | మీ గమనం ఎటువైపు | 24 |
| 7. | కుబుసం | 25 |
| 8. | ప్రదర్శన | 26 |
| 9. | ఈ దేశంలో | 27 |
| 10. | డబ్బు | 28 |
| 11. | నువ్వు వెలిగించే సూర్యుడికోసం | 29-30 |
| 12. | ఎప్పుడు | 31-32 |
| 13. | పాపం పేదవాడు | 33 |
| 14. | ఆకలి పోరాటంలో | 34 |
| 15. | అతుకుల బ్రతుకు | 35 |
| 16. | చీకటి కోనాలను చీల్చు | 36-37 |
| 17. | ఉరి తియ్యబడిన ప్రశ్న | 38-39 |
| 18. | వందేమాతరం | 40 |
| 19. | చైతన్య బావుటా | 41 |
| 20. | సూరీని రాకతో | 42 |

| | | |
|---|---|---|
| 21. | భిన్న ధృవాలు | 43 |
| 22. | జాగ్రత్త సుమా | 44 |
| 23. | సత్యాన్ని వెతకి చూడు | 45 |
| 24. | కళ్ళు తెరు | 46 |
| 25. | అరణ్యరోదన | 47-48 |
| 26. | మనసు | 49 |
| 27. | నిన్ను నువ్వే | 50 |
| 28. | ఈ సమాజ ప్రతీక | 51 |
| 29. | డబ్బు చుట్టూ సానుభూతి | 52 |
| 30. | ఆకలీ! నీ ఖరీదెంత? | 53 |
| 31. | కంచే చేను మేస్తే | 54 |
| 32. | కన్నీటి జాడల్లో | 55 |
| 33. | భగ్నశిల్పం | 56 |
| 34. | భావానికి ఊపిరియై | 57 |
| 35. | అనుభవం అందుకున్న శిఖరం | 58-60 |
| 36. | పూల మంటలు | 61 |
| 37. | అర్థం - పరమార్థం | 62 |
| 38. | సమాజం | 63 |
| 39. | ఈ వ్యవస్థలో | 64 |
| 40. | కాలం తీర్పుకోసం జీవించే ఆశ | 65-67 |

# కవి హృదయం

నా గుండె లోపలి
గాయాల బాధను
గేయాలుగా
రచించే ఓ కవీ !

బాధను వర్ణించకు
గాయాల గతాన్ని
బయటకు లాగు !

ప్రతీకార జ్వాలను
సమర్థించి రెచ్చగొట్టు !

చెత్త కవిగా కాక
చైతన్యకవిగా రాణించు !

# గుండె మండిన ఎరుపు

ఉషోదయం మొదలు
ఎదురుచూస్తూనే ఉన్నాను
నవోదయం కోసం-
ఎక్కడో పొలికేక
తిరిగి చూశాను !

ఆకలి మంటలతో
పీలికలైన దుస్తులతో
అలమటించే
గుండెల రోదనలు
సైరన్‌లా...

అప్పుడు
నా గుండె మంటతో
ఉరకలు తీసే రక్తం దాడికి
నరాలు చిట్లిపోయాయి !

ఆ తాలూకు ఎరుపే
పడమటి కనుమల్లో
మండే మంటకి ప్రతీక !

సూర్యాస్తమయమని
భ్రమ పడకండి
భస్మమై పోతారు!

# జనారణ్యంలో జీవితం

గుండెగొంతును చీల్చుకొని
ఎన్నో పిలుపులు
పిలుపులే కాదు
అరుపులు, ఆక్రందనలు
కేకలు, పొలికేకలు
చావుకేకలు, గావుకేకలు
నా చెవుల్ని తూట్లు పొడుస్తుంటే-
ఆ వూరికి నిప్పంటుకుందనుకున్నాను
తుఫానులో కొట్టుకుపోతుందనుకున్నాను
పెనుగాలికి పైకప్పు లెగిరిపోతున్నాయనుకున్నాను
చెరువుగట్టు తెగి వూరిలో ఏరు పారుతుందనుకున్నాను
అంటువ్యాధులతో వూరంతా పూడ్చుకుపోతుందనుకున్నాను.

అవేమీ కాదట-
డేగలు, సర్పాలు
పులులు, సింహాలు
తోడేల్లు, రాబందులు
ఒకదానిపై మరొకటి పోటీపడి
ఈ జనారణ్యంలో నిర్భయంగా సంచరిస్తుంటే-
చరిత్ర తిరిగి రాసే తమ జీవిత పుటలపై
అవి రక్తధారల్ని ముద్రిస్తాయన్న భయంతో
తిరుగుబాటు తెలియని జీవులు
అరిచే చేతకాని అరుపులట అవి !

# భవిష్యత్ కురిసే ఆనంద భాష్పం

గతంలో జీవిస్తూ
వర్తమానంలో చస్తూ
తుదిశ్వాస పీల్చే
కొందరి మెదడు ఆకాశంలో
ఆశయాల మేఘాలు
ఆలోచనల మెరుపులు
ఆదర్శాల ఉరుములు పుట్టి
చైతన్యాన్ని, ఆవేశాన్ని
కుంభవృష్టి కురిపిస్తే
ప్రతిఫలంగా
భవిష్యత్ స్మశానంలో
ఎండిన మ్రోడులు చిగుర్చినట్లు
ఆకలితో ఎండిన డొక్కలు నిండినట్లు
ఎండా, వానా, గాలి, నీరు
అందరికీ సరిపోతున్నట్లు
న్యాయం, ధర్మం
నిర్భయంగా జీవిస్తున్నట్లు
వైద్యులు, చట్టాలు, రక్షణలు
నిస్వార్థంగా మారినట్లు
నిస్సహాయంగా కన్నీరు కార్చే కళ్ళలో
ఆనంద భాష్పాలు జాలువారుతున్నట్లు
అప్పుడే అందిన వార్తగా
"కాలం ఎప్పుడు ప్రకటిస్తుందా" అని
నా నిరంతర నిరీక్షణ !

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gundelonchi+Arunodayam**

* * *